ప్రజారోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత

- రూ. 15.51లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
- ఏలూరు ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని


చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆళ్ల నాని


దివ్యాంగునికి ట్రై సైకిల్ అందజేస్తున్న ఎమ్మెల్యే ఆళ్ల నాని

ఏలూరు టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజారోగ్య పరిరక్షణకు కట్టుబడి ఉందని, పేదవర్గాల ప్రజలకు ఆధునిక వైద్యాన్ని చేరువ చేయడమే కాకుండా ఆపదలో ఉన్న పేదల వైద్య చికిత్సలకు సీఎంఆర్ఎఫ్ కింద సొమ్ములు మంజూరు చేస్తూ ఆదుకుంటున్నారని ఏలూరు ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆళ్లనాని చెప్పారు. ఏలూరు శ్రీరామ్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం పలువురు లబ్ధిదారులకు రూ.15లక్షల 51 వేల చెక్కులను ఎమ్మెల్యే నాని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్యసేవలే లక్ష్యంగా పటిష్ఠమైన కార్యాచరణ ప్రణాళికతో పనిచేస్తున్నారని తెలిపారు. ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించడంతో పాటు శస్త్ర చికిత్సలు చేయించుకున్న రోగులకు ఆరోగ్య ఆసరాగా చికిత్స అనంతరం జీవనభృతిని సైతం అందించడం విశేషమన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలో లేని వ్యాధుల చికిత్సలకు ఆయా ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకున్న రోగులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సాయాన్ని అందచేస్తున్నారని తెలిపారు. 6వ డివిజన్‌కు చెందిన ఎర్రంశెట్టి వీరవెంకట సత్యనారాయణకు రూ. 10 లక్షలు, హనుమాన్ నగర్ ప్రాంతానికి చెందిన మృదులకు రూ. 2.20 లక్షలు, రాజరాజేశ్వరి నగర్‌కు చెందిన జీ.సుమలమ్మకు రూ. 60 వేలు, 14వ డివిజన్‌కు చెందిన యాండ్రపు అనిల్‌కు రూ. 65 వేలు, 34వ డివిజన్‌కు చెందిన బొడ్డు పద్మావతికి రూ. 1.80 లక్షలు, 1వ డివిజన్‌కు చెందిన వీరంకి సాయికి రూ. 26 వేలు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సుంకర చంద్రశేఖర్, యర్రంశెట్టి సుమన్, ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ దిరిశాల వరప్రసాదరావు, కోఆప్షన్ సభ్యులు మున్నుల జాన్, పలువురు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ట్రైసైకిల్స్, వీల్‌చైర్స్ పంపిణీ

ఏలూరు టౌన్: రాష్ట్రంలో దివ్యాంగుల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎన్నడూ లేని విధంగా దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, వీల్‌చైర్లు అందజేస్తూ ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఏలూరు ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని తెలిపారు. ఏలూరు శ్రీరామ్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం పలువురు దివ్యాంగులకు వీల్‌చైర్లు, ట్రై సైకిళ్లు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రభుత్వాలు దివ్యాంగులను పట్టించుకున్న దాఖలాలు లేవని, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దివ్యాంగులకు చేదోడుగా నిలుస్తున్నారని తెలిపారు. ఏలూరు నియోజకవర్గంలో ఇప్పటికే పలువురికి ట్రైసైకిళ్లు, వీల్‌చైర్స్ అందచేశామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందించడమే లక్ష్యంగా ఈ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాసరావు, నూకపెయ్యి సుధీర్‌బాబు, జిల్లా కోశాధికారి మంచెం మైబాబు, ఎఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవులు, కోఆప్షన్ సభ్యులు మున్నుల జాన్ గురునాథ్, కార్పొరేటర్లు, పార్టీ నాయకులు ఉన్నారు.

క్లుప్తంగా

అవినీతి నిరోధానికి కృషి చేయాలి


అవినీతి నిరోధంపై అవగాహన ర్యాలీ చేస్తున్న విజిలెన్స్ ఎస్పీ కరణం కుమార్

ఏలూరు టౌన్: సమాజంలో అవినీతిని నిరోధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అవినీతిరహిత పాలనకు ప్రజలు సహకరించాలని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ కరణం కుమార్ తెలిపారు. ఏలూరులోని డాక్టర్ కేకేఆర్ గౌతమ్ పాఠశాల విద్యార్థులు, విజిలెన్స్ సిబ్బంది అవినీతి రహిత సమాజంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు నగరంలో ర్యాలీ చేపట్టారు. విద్యార్థులు ప్లకార్డులు పట్టుకుని సే నోటు కరప్షన్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు పారదర్శక, జవాబుదారీ పాలన అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రజలు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ డీఎస్పీ సింగలూరి వెంకటేశ్వరరావు, డీఈఈ పీ.శ్రీనివాసన్, విజిలెన్స్ సీఐ యుజే విల్సన్, సీఐ పీ.శివరామకృష్ణ, ఏఈ టీ.శ్రీనివాసరావు, ఏఈఈ ఎం.రూపేష్ వర్మ, ఎం. అనిల్‌బాబు, ఏజీ పీ.శ్రీధర్ ఉన్నారు.

కిసాన్ మోర్చ ఏలూరు జిల్లా కార్యదర్శిగా రామకృష్ణ ప్రసాద్


నియామక పత్రం అందుకుంటున్న మరకా రామకృష్ణ ప్రసాద్

ఏలూరు (టూటౌన్): కిసాన్ మోర్చ ఏలూరు జిల్లా కార్యదర్శిగా మరకా రామకృష్ణ ప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు కీర్తి వెంకట రామప్రసాద్ నుంచి నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా మరకా రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి మోదీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు జిల్లాలోని అందేలా రైతులకు సహాయం చేస్తానన్నారు. తనకు పదవిని ఇవ్వడంలో సహకరించిన బిజెపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి తపన చౌదరి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోడూరి లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షుడు సీహెచ్ విక్రమ్ కిషోర్, ఏలూరు అసెంబ్లీ కన్వీనర్ గాది రాంబాబులకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి


ఏలూరు సబ్‌ట్రెజరీ ఏటిఓకి వినతి పత్రం ఇస్తున్న పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు

ఏలూరు (టూటౌన్) : ప్రభుత్వ పెన్షనర్స్‌కు ప్రతి నెలా మొదటి తేదీనే పెన్షన్ ఇవ్వాలని, బకాయి పడిన డిఏ అరియర్స్ చెల్లించాలని కోరుతూ ఏపీ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు శుక్రవారం ఏలూరు సబ్‌ట్రెజరీ ఏటిఓ జి.సత్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. ఏపీ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ పిలుపు మేరకు ఏలూరు జిల్లా ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగ సంఘం నాయకులు, నగరపాలక సంస్థ విశ్రాంత ఉద్యోగులు కోట దిబ్బ సబ్ ట్రెజరీ ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం ఏటిఓకి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ 11వ పీఆర్సీ బకాయిలు చెల్లించాలన్నారు. అసోసియేషన్ ఏలూరు జిల్లా అధ్యక్షుడు బి.ఆంజనేయులు, కార్యదర్శి కె.మహాలక్ష్ముడు, కోశాధికారి డి.గంగాధర్, నాయకులు ఇజ్రాయేల్ మాస్టర్, ఆర్ వెంకటేశ్వర్లు, ఏలూరు నగరపాలక సంస్థ విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల నమోదుకు ప్రత్యేక క్యాంపెయిన్


బీఎల్ఓ సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ సీఈఓ సుబ్బారావు

ఏలూరు రూరల్ : ఈ నెల 4, 5 తేదీల్లో ఓటర్లు నమోదు ప్రక్రియపై ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించనున్నామని జెడ్పీ సీఈఓ కెఎస్ఎస్ సుబ్బారావు చెప్పారు. శుక్రవారం ఏలూరు జెడ్పీ సమావేశ మందిరంలో బిఎల్ఓ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఏలూరు నియోజకవర్గంలోని 212 పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక క్యాంపెయిన్ ఏర్పాటు చేసామన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ బీఎల్ఓలు కేంద్రాల్లో అందుబాటులో ఉంటారన్నారు. 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు కొత్తగా ఓటు నమోదు చేసుకోవచ్చన్నారు. ఇదే క్రమంలో ప్రజలు తమ ఓటు గుర్తింపుకార్డులో చేర్పు, మార్పుల కోసం దరకాస్తు బీఎల్ఓలకు అందజేయాలన్నారు. రెండురోజుల పాటు జరిగే క్యాంపెయిన్‌లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా బీఎల్ఓలు ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలన్నారు. అనంతరం తహసీల్దార్ బి సోమశేఖర్ పోలింగ్ కేంద్రాల వారీగా బిఎల్ఓల విధుల గూర్చి తెలియజేసారు. సమావేశంలో ఏలూరు రూరల్ ఎంపీడీఓ బి ప్రణవి, కమీషనర్ సంక్రాంతి శ్రీనివాస్, డిప్యూటి తహసీల్దార్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు పద్ధతిపై పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

ఏలూరు (టూటౌన్): ఏలూరు జిల్లాలోని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పలు పోస్టులకు కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు ఆ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ కెఎల్‌వి పద్మావతి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. దరఖాస్తులను స్వయంగా స్థానిక కొత్త బస్టాండ్ హీరో షోరూమ్ దగ్గరలోని జిల్లా బాలల సంరక్షణ యూనిట్ కార్యాలయం నందు ఈ నెల 10వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు అందించాలన్నారు. డిపార్టుమెంటు వారిచే కోరిన అర్హతలు కలిగి ఉన్న అభ్యర్థులను జిల్లా సెలక్షన్ కమిటీ/జిల్లా టాస్క్ ఫోర్సు కమిటీ, ఏలూరు వారిచే పిలవబడతారని తెలిపారు. పూర్తి వివరాల కొరకు ఫోన్ నెంబర్. 08812-249883 నందు సంప్రదించాల్సిందిగా కోరారు.

నేడు, రేపు ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరణ

భీమడోలు: రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల 4, 5వ తేదీల్లో శనివారం, ఆదివారాల్లో ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు స్వీకరించేందుకు ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని భీమడోలు తహసీల్దార్ ఎం.ఇందిరాగాంధీ భీమడోలులో ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా ఈనెల 4,5వ తేదీల్లోను, వచ్చే నెల 2, 3వ తేదీల్లో మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు. గత నెల 27న ఎన్నికల సంఘం ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితాలు బీఎల్‌వోల వద్ద ఉన్నందున ఓటర్లు వాటిని పరిశీలించుకోవాలన్నారు. జాబితాల్లో లోపాలుంటే మార్పులు, చేర్పులు, కొత్తగా ఓటర్లుగా చేరగోరే వారు నిర్దేశించిన దరఖాస్తులను బీఎల్‌వోలకు అందించాలన్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటలకు బీఎల్‌వోలు పోలింగ్ బూత్‌ల వద్ద అందుబాటులో ఉంటారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

స్విమ్మింగ్‌లో కైకరం విద్యార్థుల ప్రతిభ

ఉంగుటూరు: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఇండియా ఆధ్వర్యంలో డిస్ట్రిక్టు స్పోర్ట్సు అథారిటీ ఏలూరులో నిర్వహించిన జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో స్విమ్మింగు విభాగం అండర్–17లో కైకరం హైస్కూలు విద్యార్థులు విజయం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాగోలు లక్ష్మీ, శ్రీచైతన్యకుమార్, బ్యాక్ స్ట్రోక్ కేటగిరిలో రాగోలు భద్రత్‌ప్రథమస్థానం, కనమటి రాకేష్ ద్వితీయ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని హెచ్ఎం గుళ్ల ప్రసాదరావు తెలిపారు. విద్యార్థులను, శిక్షణనిచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు జి.నాగసుధ, పాపాయమ్మను ఎంఈవో కె.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులను అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ఉంగుటూరు: జాతీయ రహదారిపై బాదంపూడి మత్స్య కేంద్రం సమీపంలో ప్రైవేటు చేపల చెరువుల వద్ద నుంచి ట్రాక్టరు అకస్మాత్తుగా రోడ్డుపైకి రావడం అదే సమయంలో కైకరం నుంచి తాడేపల్లిగూడెం వైపు వెళుతున్న మోటారుసైకిల్‌ను ఢీకొంది. శుక్రవారం జరిగిన ఈ ప్రమాదంలో కైకరం గ్రామానికి చెందిన మోటారుసైకిస్టు కత్తుల రమేష్, ఆయన తల్లి గంగమ్మకు తీవ్రగాయాలయ్యాయి. తల్లి చేతిలో ఉన్న ఏడాదిలోపు బాబుకు స్వల్ప గాయాలయ్యాయి. వీరిని తాడేపల్లిగూడెం, ఆ తరువాత ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై ఎస్సై స్వామి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఏలూరు ఎమ్మెల్యే ఆళ్లనానికి అపూర్వ స్వాగతం
- ఏలూరులో 120వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం


ఏలూరు 11వ డివిజన్‌లో మహిళకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే ఆళ్ల నాని

ఏలూరు టౌన్ : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఏలూరు ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని తెలిపారు. ఏలూరులో 120వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం సాయంత్రం చేపట్టారు. 11వ డివిజన్‌లో ఇంటింటికి పాదయాత్రగా వెళుతూ ప్రజల సమస్యలను, సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. 11వ డివిజన్ కార్పొరేటర్ కోయా జయగంగ, పార్టీ నాయకులు కోయా సత్తిబాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నానికి డివిజన్ ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలతో పాటు పింఛన్లు, ఇతర పథకాలు ఏ విధంగా లబ్ధిదారులకు చేరుతున్నాయో ఆరా తీశారు. గడపగడపకూ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ దేశంలోనే ఆదర్శవంతమైన సంక్షేమ పాలన అందిస్తూ పేదలపక్షపాతిగా పేరుగాంచిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. పేదవర్గాల ప్రజల జీవన ప్రమాణాలను పెంచడంద్వారా సామాజిక అభివృద్ధి సాధించే దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అడుగులు వేస్తుందని చెప్పారు. ఒక వైపు అభివృద్ధి పనులు చేస్తూనే మరోవైపు సంక్షేమానికి పెద్ద పీట వేయడం ద్వారా ఇది ప్రజా ప్రభుత్వంలా మారిందని అభిప్రాయపడ్డారు. ఏలూరు నియోజకవర్గంలో వందల కోట్ల నిధులతో అనేక అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయని ఎమ్మెల్యే చెప్పారు.

ఈ గడపగడపకూ కార్యక్రమంలో ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎంఆర్ పెదబాబు, జిల్లా కోశాధికారి మంచెం మైబాబు, డిప్యూటీ మేయర్ గుడిదేశి శ్రీనివాసరావు, నూకపెయ్యి సుధీర్‌బాబు, ఎఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవులు, పార్టీ నగర అధ్యక్షులు బొద్దాని శ్రీనివాస్, కార్పొరేటర్లు, నగర కమిషనర్ సంక్రాంతి వెంకట కృష్ణ, సచివాలయ సిబ్బంది, నగర పాలక సిబ్బంది, వలంటీర్లు ఉన్నారు.

ఏలూరులో రూ.55కోట్లతో రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి

- నిమ్మకాయల యార్డ్ రైల్వేగేటు వద్ద నిర్మాణం
- నిర్వాసితులకు అండగా ఉంటాం : ఎమ్మెల్యే నాని


ఏలూరు మార్కెట్ యార్డ్ సమీపంలో రైల్వే గేటు (ఫైల్)

ఏలూరు టౌన్: ఏలూరు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఎమ్మెల్యే ఆళ్ల నాని నాయకత్వంలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు చేపట్టారు. తాజాగా ఏలూరు నగరంలో మరో రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి నాంది పలికారు. బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు పూర్తి చేయగా నిధులు సైతం విడుదలయ్యాయి. ఏలూరు నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో పనులు యుద్ధప్రాతిపదికన కొనసాగుతున్నాయి.

రూ.55కోట్లతో మరో రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి

ఏలూరు నగరం విస్తరిస్తోన్న నేపథ్యంలో జనాభా పెరుగుదలకు అనుగుణంగా ... భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నానిన మరో భారీ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఏలూరు ఏఎంసీ యార్డు సమీపంలో రైల్వే ఫ్లెవోవర్ బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు చేపట్టారు. బ్రిడ్జి నిర్మాణానికి రూ.55 కోట్లు నిధులు మంజూరు కావటం విశేషం. ఈ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి ఇంజనీరింగ్ అధికారులు పూర్తిస్థాయిలో ప్రతిపాదనలు సైతం సిద్ధం చేశారు. త్వరలోనే బ్రిడ్జి నిర్మాణానికి పనులు ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

నగరంలో ట్రాఫిక్ కష్టాలకు చెక్

ఏలూరు నగరంలో ప్రధానంగా జూట్‌మిల్లు సెంటర్‌లో రైల్వే ఫ్లెవోవర్ బ్రిడ్జి పురాతనమైంది. పాతబస్టాండ్ సెంటర్‌లోనూ, వట్లూరు సీఆర్ఆర్ ఇంజనీరింగ్ వద్ద రైల్లే ఫ్లెవోవర్ బ్రిడ్జిలు ఉన్నాయి. ఏలూరులో విపరీతంగా ట్రాఫిక్ పెరిగిపోవటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాడేపల్లిగూడెం వైపు నుంచి ఆశ్రం మీదుగా ఏలూరు నగరంలోకి వచ్చేందుకు మార్కెట్ యార్డ్ వద్ద రైల్వేగేటుపై మరో రైల్వే ఫ్లెవోవర్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని నిర్ణయించారు. ఈ ప్రాంతంలో బ్రిడ్జి నిర్మాణంతో నగరంలోకి వచ్చే వాహనాలకు ట్రాఫిక్ ఇబ్బందులు తీరినట్లే అంటున్నారు. ఏలూరు నగర జనాభా సుమారుగా మూడున్నర లక్షలకు చేరటంతో రోడ్లను విస్తరించటం, బ్రిడ్జిల నిర్మాణాల ఆవశ్యకత ఎంతైనా ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతుంది.

నిర్వాసితులకు అండగా

మార్కెట్ యార్డు సమీపంలోని రైల్వే గేటు వద్ద రైల్వే ఫ్లెవోవర్ బ్రిడ్జి నిర్మాణానికి రంగం సిద్ధమైంది. ఈ ప్రాంతంలో రైల్వే బ్రిడ్జి నిర్మాణంతో నిర్వాసితులుగా మారుతున్న ప్రజలకు అండగా ఉంటానని ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని హామీ ఇచ్చారు. ఇప్పటికే వారితో ప్రత్యేకంగా సమావేశంలో ఎమ్మెల్యే నాని మాట్లాడారు. ఈ ప్రాంతంలో సుమారుగా 82 మంది ఇళ్లు కోల్పోతున్న తరుణంలో వారందరికీ ప్రత్యేకంగా ఇళ్ల స్థలాలతో పాటు ఇంటి నిర్మాణానికి రుణాలు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే నాని హామీ ఇవ్వటంతో నిర్వాసితులైన ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. అక్కడి నిర్వాసితులకు పునరావాసం కల్పించిన అనంతరం బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే నాని భరోసా ఇవ్వటంతో వారంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఎమ్మెల్యే ఆళ్ల నానితోనే అభివృద్ధి



ఏలూరు నియోజకవర్గంలో ఏదైనా అభివృద్ధి జరిగింది అంటే .. కేవలం ఎమ్మెల్యే ఆళ్ల నాని హయాంలో మాత్రమే జరిగింది. ఏలూరు ప్రజలకు ఏమి కావాలన్నా ఆయనతోనే సాధ్యం. గతంలో తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపించారు. తమ్మిలేరు వరద ముంపు భయం నుంచి ప్రజలకు శాశ్వత పరిష్కారంగా రక్షణగోడ నిర్మాణం చేయించారు. రోడ్లు, డ్రెయినేజీలు ఇలా ప్రతి విషయంలోనూ ఎమ్మెల్యే నాని ప్రజలకు అండగా నిలుస్తున్నారు.

– పిట్టా ధనుంజయ్, ఏలూరు

ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం



ఏలూరు నగరంలో ట్రాఫిక్ సమస్య పెరిగిపోతున్న దశలో ముందుగానే గుర్తించిన ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని శాశ్వత పరిష్కారం చూపిస్తున్నారు. మార్కెట్ యార్డ్ వద్ద రైల్వే ఫ్లెవోవర్ బ్రిడ్జి నిర్మాణం చేయటంతో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభిస్తుంది. నిర్వాసితులకు సైతం భరోసా కల్పించి పునరావాసం కల్పించేందుకు ఎమ్మెల్యే ఆళ్ల నాని చర్యలు చేపట్టారు. రాబోయే కాలంలో ఏలూరును మరింత అభివృద్ధి చేయాలంటే ఆయన మరోసారి ఎమ్మెల్యే కావాలి.

– ప్రసాదపు వేణుగోపాల్, ఏలూరు

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను విరమించుకోవాలి


విద్యాసంస్థల బంద్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

ఏలూరు (టూటౌన్) : విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చేసే ఆలోచనను తక్షణమేమ విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 8వ తేదీన విద్యా సంస్థల బంద్‌కు నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక ఆర్ఆర్‌పేట స్ఫూర్తిభవన్ నందు శుక్రవారం విద్యాసంస్థల బంద్‌కు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పరుచూరి రాజేంద్రప్రసాద్, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షుడు పెనుబోయిన మహేష్ యాదవ్,ఐసా జిల్లా ప్రధాన కార్యదర్శి గరికె అఖిల్, పిడిఎస్‌యూ నగర అధ్యక్షుడు మంద క్రాంతి కుమార్‌లు మాట్లాడారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ చేసి అదానికి అప్పగించే ప్రయత్నంలో కుట్రపూరితంగా మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ కోసం జరుగుతున్న పోరాట కార్యక్రమాలు ఈ నెల 8 నాటికి వెయ్యి రోజులు అవుతున్న సందర్భంగా విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో బంద్‌కు పిలుపు నివ్వడం జరిగిందన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం సమరశీల పోరాటానికి విద్యార్థి,యువకులు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ తుర్లపాటి రాజు, శేఖర్, వరప్రసాద్, సాయన బాలు, జి.నాగేంద్ర, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూర ప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	27
డీ.తిరుమల ఏలురు బీహెచ్‌ఈఎల్	22.15	29
ఏలూరు – బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	42
ఏలూరు – తిరుపతి(ఇంద్ర)	19.00	33

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు –బీహెచ్‌ఈఎల్	21.45	4820	12
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	16
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	12
ఏలూరు – జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	21
ఏలూరు బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం	21.00	4804	22
ఏలూరు –ఈసీఐఎల్	22.30	4814	21
ఏలూరు – విశాఖపట్నం	12.00	4840	32
ఏలూరు బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం	21.00	98512	--
ఏలూరు బీహెచ్‌ఈఎల్	22.30	98506	--
ఏలూరు –తిరుపతి	16.00	4830	24

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర		
టమాటాలు	32	అరటి కాయ (1)	07-10
వంకాయలు (గులాబీ)	18	చిక్కుడు కాయలు	84
వంకాయలు (కాంతులు)	20	చామదుంపలు	40
వంకాయలు (తెలుపు)	40	ములక్కాడలు	10-12
బెండకాయలు	20	కంద	60
పచ్చిమిర్చి	40	బీట్‌రూట్	40
కాకర కాయలు	20 - 24	కీరా దోస	40
బీరకాయలు	24	ఫ్రెంచ్‌బీన్స్	80
క్యాబేజీ	20	అల్లం	130
క్యారెట్	40	కొత్తిమీర (కట్ట)	25
దొండకాయలు	16	పాలకూర	12
బంగాళదుంపలు	26	చుక్కకూర	10
ఉల్లిపాయలు	60	తోటకూర	12
గోరుచిక్కుడు	30	గోంగూర	06
దోసకాయలు	20	పుదీనా	05
ఆనబకాయ (1)	15- 20	క్యాప్సికమ్	70
పొట్లకాయ(1)	20	చిలకదదుంప	30
		నిమ్మకాయలు (డజను)	--